తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
9 ఫిబ్రవరి 2026
Follow :



## కాంగ్రెస్ గెలుపే జిన్నారం అభివృద్ధికి మలుపు



- మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల విజయం కోసం అవిశ్రాంత పోరాటం : ఉప్పలపాటి శ్రీకాంత్
- వార్డు స్థాయిలో బలోపేతం, ప్రజలతో సన్నిహిత సంబంధాలు
- సంక్షేమ పథకాలు, మౌలికసదుపాయాలపై ప్రత్యేక దృష్టి
- క్రమశిక్షణ, ఐక్యతతో ప్రజల్లోకి వెళ్లాలని పిలుపు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 08 (జనం సాక్షి):**
కాంగ్రెస్ పార్టీ విజయంతోనే జిన్నారం మున్సిపాలిటీతో పాటు తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధిని సాధిస్తుందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, జిన్నారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ గౌరవ కోఆర్డినేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ధీమాగా పేర్కొన్నారు. జిన్నారం మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల కార్యాలయాల్లో ఆదివారం మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు, జిన్నారం మండల స్థాయి నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన శ్రీకాంత్.. అభ్యర్థుల గెలుపు కోసం అవిశ్రాంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
సమీక్ష సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన కార్యాచరణపై సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు. ప్రతి వార్డులో పార్టీ స్థితిగతులు, బూత్ స్థాయి బలోపేతం, ఓటర్లతో మరింత సన్నిహిత సంబంధాలు కొనసాగించే విధానం, ప్రజల నుంచి వస్తున్న సమస్యలు, సూచనలపై సవివరంగా సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా వార్డు సభ్యులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి నమ్మకం పెంచాలని ఆయన పునరుద్ఘాటించారు. పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని శ్రీకాంత్ సూచించారు. పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో, ఐక్యతతో పనిచేస్తూ ఎన్నికల నియమావళిని పాటిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఓటరుతో నేరుగా మమేకమై పార్టీ ఆశయాలు, ప్రభుత్వ విజయాలను వివరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు మహమ్మద్ అన్వర్ షరీఫ్, మరపు గంగాధర్ రావు, బండారు మోహన్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, గిరి, రోషన్, మహమ్మద్ ఖాజా, నరేష్, శివ, బాబురావు, సాంబయ్య, బాలు చౌదరి, ప్రసాద్, ముజీబ్, గణేష్ గౌడ్, చందు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### గ్రామీణ పట్టణ ప్రాంతాల అభివృద్ధి సంక్షేమం కోసమే

## ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపి రంజిత్ రెడ్డి**



**చేవెళ్ల, ఫిబ్రవరి 08 (జనంసాక్షి) :** గ్రామీణ పట్టణ ప్రాంతాల అభివృద్ధి సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపి రంజిత్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నిక ప్రచారంలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఉరెళ్ళ1,2, చేవెళ్ల 12, 14 వ వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎన్ని ఇబ్బందులు అయినా సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం, 200యూనిట్లు ఉచిత విద్యుత్తు, మహిళ శక్తి రూ.500 వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరిగిందన్నారు. కొత్తగా కొత్తగా ఏర్పాటు అయిన మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యాదయ్య, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, చేవెళ్ల నియోజవర్గం ఇంచార్గ్ పామేనా భీం భరత్, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారు ఆగి రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, రమేష్ గౌడ్, వార్డుల అభ్యర్థులు సమతా వెంకట్ రెడ్డి, శైలజా వెంకట్ రెడ్డి, స్వాతి శ్రీకాంత్ రెడ్డి, కల్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, రాము గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





## సీఎం రేవంత్ పని కేసీఆర్‌ను తిట్టడమే

- హామీల అమలు చేయకుండా గాలిమాటలు
- గత ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలే కనిపిస్తున్నాయి : సబితా రెడ్డి
- రెండేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలి
- మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయండి

**మొయినాబాద్, ఫిబ్రవరి 08 (జనం సాక్షి):**
ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తన పనిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడమే పెట్టుకున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి తీవ్రంగా విమర్శించారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గాలిమాటలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.
మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం, మొయినాబాద్, సురంగల్, అప్పోజీగూడ, చిలుకూరు, హిమాయత్‌నగర్ వార్డుల్లో ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సబితా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఇప్పటికీ ప్రజలకు కనిపిస్తున్నాయని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఏమి చేసిందో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని ఆమె ఆరోపించారు. ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలంటే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సబితా రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జీలు జయసింహ, అమృత్‌లాల్ చౌహాన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులు, స్వప్న, నరోత్తంరెడ్డి, మహబూబ్, జగన్మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ లావణ్ అంజి రెడ్డి, నిర్దుల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అనాథలకు అన్నదానం

హైదరాబాద్, జనంసాక్షి : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై ఆకలితో ఉన్న అనాథులు, నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాలను గుర్తించి స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 294వ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ,తదితరులు పాల్గొన్నారు.

### టూ వీలర్స్ మెకానిక్‌లకు

# అండగా ఉంటా బిఎల్ఆర్



**కాప్రా, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) :** టూ వీలర్ మెకానికులకు అండగా ఉంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హెచ్ఎంఆర్ మూడవ వార్షికోత్సవ వేడుకలను చర్లపల్లి సిఐఏ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమంతో పాటుగా సామాజిక స్పృహతో పని చేస్తానన్నారు. ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. టు వీలర్ మెకానిక్ లకు సంబంధించి ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చూపుతా నన్నారు. హెచ్ఎంఆర్ భవన నిర్మాణానికి కావలసిన స్థలాన్ని కేటాయిం చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే ట్రాఫిక్ పోలీసులతో ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఉన్నతాధికారులతో మాట్లాడి ఇబ్బం దులు లేకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల మరణించిన మెకానిక్ రవి కుటుంబానికి హెచ్ఎంఆర్ ఆధ్వర్యంలో సమకూ ర్చిన నాలుగు లక్షల రూపాయలను మరణించిన రవి కుటుంబ సభ్యులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. సామాజిక భావనతో ఆపదలో ఉన్న తోటి మెకానిక్ కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన హెచ్ఎంఆర్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలోహెచ్ఎంఆర్ అధ్యక్షుడు జి అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఏ నరేందర్ యాదవ్,కోశాధికారి యం మైపాల్ రెడ్డి,ఉప కార్యదర్శి డి శ్రీనివాస్, మహేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే క్రీడా కాదు ఆత్మవిశ్వాసం ఆత్మరక్షణ

జక్కిడి ప్రభాకర్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** ఎల్. బి నగర్ నియోజకవర్గం లోని చింతలకుంట చెక్ పోస్ట్, పల్లవి గార్డెన్స్ లో డైనమిక్ టైక్వాండో క్లబ్, గంఘాన్ టైక్వాండో అకాడమీ వారి ఆధ్వర్యంలో ది వరల్డ్ ఫేమస్ మార్షల్ ఆర్ట్స్ కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ కార్యక్రమానికి టిపిసిసి ప్రతినిధి బ్లాక్ బెల్ట్, బాడీ బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ నేషనల్ బాడీ బిల్డర్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ కరాటే అనేది కేవలం క్రీడా మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణను, ప్రతి విద్యార్థి తన శరీరాన్ని మాత్రమే కాదు తన మనసును కూడా బలంగా తీర్చుదుకునే గొప్ప విద్య మార్షల్ ఆర్ట్స్ అని వారు కొనియాడారు. నేటి యువత మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా సమాజానికి అవసరమైన ధైర్యం, క్రమశిక్షణ అందించవచ్చు అని అన్నారు. బాలికలు ఆత్మరక్షణలో ముందు ఉండాలంటే మార్షల్ ఆర్ట్స్, కరాటే ముఖ్యం అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ ప్రో త్సా హం అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామి నర్ ప్రవీణ్ కుమార్, కోచ్ లు మణిదీప్, రజని, వెంకట్, సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ మయం అయిన తాండూరు

**రహదారులన్నీ గులాబీమయం**

**ఎటు చూసినా గులాబీ జెండా దర్శనం**



**తాండూరు ఫిబ్రవరి 8(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాండూరు పట్టణానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాకతో తాండూర్ పట్టణం గులాబీమయం అయింది. రహదారులన్నీ గులాబీ జెండాలతో చూపర్లని ఆకట్టుకుంటున్నాయి. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ప్రచార పాటలతో గులాబీ పండగ వాతావరణం నెలకొంది. పట్టణంలో ఎటు చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతూ కనువిందు చేశాయి. ప్రజల చూపులన్నీ గులాబీ జెండాలపై తిప్పుతున్నారు.

# శ్రీశైల బ్రహ్మోత్సవాల్లో శంకర్ యాదవ్ చే అన్నప్రసాద కార్యక్రమం

- ప్రతిరోజూ 8 వేల నుంచి 10 వేల మంది శివభక్తులకు అన్నప్రసాద వితరణ
- గత 9 సంవత్సరాలుగా నిరంతరంగా అన్నదాన సేవలు నిర్వహిస్తున్న శంకర్ యాదవ్
- శంకర్ యాదవ్‌ను సన్మానించిన విశ్వం పంతులు , మిత్రబృందం
- ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు అన్నప్రసాద వితరణ



**తాండూరు ఫిబ్రవరి 8(జనంసాక్షి):** శ్రీశైలం బ్రహ్మోత్సవాల సందర్భంగా శివభక్తుల సేవలో తాండూరుకు చెందిన శ్రీ సాయిపుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత శంకర్ యాదవ్ నిమగ్నమయ్యారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబ దేవి దర్శనార్థం వచ్చే భక్తులకు గత రెండు రోజులుగా అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు.గత తొమ్మిది సంవత్సరాలుగా శంకర్ యాదవ్ శ్రీశైలంలో నిరంతరంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదానం చేయడాన్ని ఆనవాయితీగా కొనసాగిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం కూడా ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ 8 వేల నుంచి 10 వేల మంది భక్తులకు అన్నప్రసాదం అందజేస్తున్నారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాకు చెంది న ప్రముఖ వాస్తు జ్యోతిష్యులు విశ్వం పంతులు, శ్రీశైలం దేవాలయ అర్చకులు గంగాధర్ పంతులు, తాండూరు స్నేహితుల బృందం, చెంగోల్ గ్రామ యువకులు, శివ స్వాముల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. శివపార్వతుల అను గ్రహం , ఆజ్ఞతోనే ఈ సేవా కార్యక్రమం సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పండితులు విశ్వం పంతులు శంకర్ యాదవ్‌ను శాలువాతో సత్కరించి, శివుని ప్రతిమను అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే శ్రీశైలం దేవాలయ చైర్మన్ పోటుగుంట రమేష్ నాయుడును శంకర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. గత 9 సంవత్సరాలుగా శ్రీశైలంలో అన్నదాన కార్యక్ర మాలు నిర్వహిస్తున్న శంకర్ యాదవ్‌ను చైర్మన్ అభినందించారు. ఆయన చేతుల మీదుగా అన్నప్రసాద కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం కన్వీనర్ కందు కూరి రాజ్ కుమార్, జొన్నల వినోద్ కుమార్ , మనోహర్ యాద వ్, ప్రేమ్ కుమార్, వట్టి నాగులపల్లి మాజీ కౌన్సిలర్ కిషోర్ యాదవ్, కుటుంబ సభ్యులు హనుమయ్య చంద్రకళ, వైష్ణవి, అభినవ్ సాయి, జ్యోతి, ఋషు కేశ్, బంటు మల్లప్ప, రాములు యాదవ్, మల్ రెడ్డి, కిరణ్ యాదవ్, కల్వ ఉమాశంకర్, శ్రీకాంత్, పీకే మల్లేష్, అరవింద్, వెంకటేష్, చెంగోల్ గోపాల్, రఘునాథ్ రెడ్డి, పవన్, దిలీప్ సింగ్, అరుణ్ కుమార్, అనిల్, అంజి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# మణికొండలో ప్రజా సమస్యలపై

## బి.ఆర్.ఎస్ నాయకుల పర్యటన



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** "మీ సమస్య , మా బాధ్యత" నినాదంతో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూలిపాళ ఆధ్వర్యంలో ఆదివారం మణికొండ పరిధిలోని సుందర్ గార్డెన్, షిరిడి సాయి నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ వద్ద సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో వాహనాలు రోడ్లపై నిలిపివేయబడుతున్నాయని, దీని వల్ల ట్రాఫిక్ అంతరాయం, అసాంఘిక కార్యకలాపాలు పెరిగి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. షిరిడి సాయి నగర్‌లో అమృత సంస్థ 60 ఫ్లాట్లతో నిర్మిస్తున్న బహుళ అంతస్తు సముదాయానికి మౌలిక సదుపాయాలు పరిశీలించకుండా హెచ్.ఎం.డి.ఏ అనుమతి ఇచ్చిందని బి.ఆర్.ఎస్ విమర్శించింది. త్రాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సరైన రోడ్లు లేకపోవడంతో భవిష్యత్తులో ప్రజలకు సమస్యలు తప్పవని హెచ్చరించింది. భారీ వాహనాల రాకపోకలతో రోడ్లు ధ్వంసమవుతున్నాయని తెలిపింది. అలాగే అభినందన సంస్థ నిర్మిస్తున్న 20 ఫ్లాట్ల భవనంలో భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ప్రమాదాల అవకాశం ఉందని ఆరోపించారు. రెండు నిర్మాణ సంస్థలు కార్మికుల కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడంతో బహిరంగ మలమూత్ర విసర్జనలు జరుగుతున్నాయని, మున్సిపల్ అధికారులు స్పందించడంలేదని స్థానికులు వాపోయారు. కుక్కల బెడద కూడా తీవ్రంగా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో "బహిరంగ మూత్ర విసర్జన వద్దు - పరిశుభ్రత ముద్దు" అనే నినాదాలతో బి.ఆర్.ఎస్ నాయకులు ప్రాంతంలో పర్యటించి అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గుట్టమీద నరేందర్, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, సుమనళిని, జైరాం, బాబు రావు, శివ, శ్రీనివాస్, హుసన్, పాల్గొన్నారు.

# వాల్మీకీ నగర్ ప్రజలకు పరిమళ నజరానా

- పుట్టినా, పెళ్లైనా నగదు అందిస్తాం
- వార్డు ప్రజలకు కౌన్సిలర్ అభ్యర్థి
- పరిమళ హామీల జల్లులు



**తాండూరు ఫిబ్రవరి 8(జనంసాక్షి)** మున్సిపల్ పరిదిలోని 23వార్డు ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ హామీ ల వర్షం కురిపించారు.ఎన్నికల్లో భాగంగా వార్డులోని వాల్మీకీ నగర్ ప్రజలకు నజరానా ప్రకటిం చారు. వార్డులోని పేదింట్లో ఆడపిల్ల పుట్టినా, పెళ్లైనా నగదు సాయం అందిస్తా నని ప్రకటించారు. ఇంట్లో ఆడపిల్ల పుడితే రూ.2,500లు అందిస్తానని తెలి పారు. అదేవిధంగా ఆడపిల్ల వివాహ సమయంలో రూ. 11వేల నగదు కానుక ను అందిస్తానని హామి ఇచ్చారు. గడ్డలి పరిమళ తీసుకున్న నిర్ణయంతో స్థానిక ప్రజల్లో ఆమెకు ఆదరణ మరింత పెరుగుతోంది. ఎన్నికల్లో ప్రజలు ఆమె గెలు పును ఆకాంక్షిస్తూ ఆమె వెంట నడుస్తున్నారు. ఈ సందర్భంగా పరిమళ మాట్లా డుతూ వాల్మీకీ నగర్ ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల అవసరాలు తీర్చడమే ధ్యేయమని అన్నారు.

# సోనియా గాంధీ నగర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కాప్రా ఫిబ్రవరి 8 (జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నియోజవర్గం లోని చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియా గాంధీ నగర్ ఫేజ్--1లో నూతనంగా ఏర్పాటు చేసిన సొసైటీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బిక్షపతి , గౌరవ అధ్యక్షుడు బాల నర్సింహా కాలని వాసులు బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు మహేష్ గౌడ్ ,నాయకులు శివ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారీ
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి



**అబ్దుల్లాపూర్మేట్, (జనంసాక్షి):** దేశంలో కార్మికుల హక్కులను హరించే లక్ష్యంతోనే కేంద్ర ప్రభుత్వం నాలుగు అప్రజాస్వామిక లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చిందని, వాటిని వెంటనే రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 2020లో కరోనా కాలాన్ని ఆసరాగా చేసుకుని, కార్మికుల పోరాటాల ద్వారా సాధించు కున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయా లని ప్రయత్నించిందని వారు విమర్శించారు. ఈ చట్టాలు పూర్తిగా పెట్టుబడిదారులు, పెద్ద పారిశ్రా మి కవేత్తలకు అనుకూలంగా ఉండి, కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని పేర్కొన్నారు.ఈ నెల 12న నాలుగు లేబర్ కోడ్‌ల రద్దును ప్రధాన డిమాండ్‌గా పెట్టుకొని కేంద్ర-రాష్ట్ర కార్మిక సం ఘాలు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు వారు ప్రకటిం చారు. ఈ సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం రంగారెడ్డి జిల్లా రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేజ్--2లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా హరిసింగ్ నాయక్ అధ్యక్షతన ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా అందోజు రవీంద్ర చారీ మాట్లాడుతూ, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలనే అమలు చేస్తోంద న్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం, దాని స్థానంలో కొత్త స్కీంలను తెచ్చే ప్రయత్నాలు చేయడం, ఎల్ఐసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో విదేశీ పెట్టుబడులను ఆహ్వానిం చడం వంటి చర్యలు దీనికి నిదర్శనమన్నారు. సమాన పనికి సమాన వేతనం, కార్మికులందరికీ కనీస వేతనం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు పోరాటాలు కొనసాగుతాయని, ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక లోకం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, బీఓసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్, సిపిఐ మండల నాయకులు యేశాలి నర్సింహా, పొన్నాల యాద గిరి, దవుల రాములు, మంగళపల్లి రవి, సాయిలు, కాసిం, కురుమయ్య, ఈశ్వరయ్య, యాదగిరి, నన్నే సాబ్, శోభన్ వెంకట్ రాములు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

సిఐటియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి



**హయత్ నగర్, (జనంసాక్షి):** హయత్‌నగర్‌లోని ఆర్టీసీ డిపో వద్ద ఉన్న సిఐటి యు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు హయత్ నగర్ సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య అధ్యక్షతన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు రంగారెడ్డి సిఐటియు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 100 సంవత్సరాల క్రితం కార్మికులు కొట్లాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొ స్తుందని, కొత్తగా ప్రవేశ పెట్టిన విద్యుత్ బిల్లు వలన ప్రజలపై విద్యుత్ భారా లు పెరిగి పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతారని వారు అన్నారు. విబీజిరాంజీ చట్టము వలన గ్రామాల్లో ఉపాధిని కోల్పోయి వ్యవసాయ కార్మికులు పని దినాలు లేక ఉపాధి కోల్పోతా రని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్య తిరేక విధానాలను వ్యతిరేకిం చాలని వారు కార్మికులకు కర్షకులకు విద్యా వంతులు మేధావులకు వారు పిలు పు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ జిల్లా అధ్యక్షులు ముషం నరహ రి, కెవిపిఎస్ నాయకులు కనకయ్య, ఐద్వా నాయకురాలు తిరుమల సంధ్య, ప్రజా సంఘాల నాయకులు కొత్త గణేష్ గౌడ్, మల్లేశం, ఆర్టీసీ నాయకులు రాసూరి బిక్షపతి, సిఐటియు నాయకులు, వరప్రసాద్, పాల్గొన్నారు.

# భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా పోతురాజు సుధీర్



**నవాబు పేట్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన నవాబుపేట్ మండలం పరిధిలోని చిట్టిగిద్ద గ్రామానికి చెందిన పోతు రాజు సుధీర్ ఆయన మాట్లాడుతూ .. 14న జిల్లా అధ్యక్షునిగా వికా రాబాద్ జిల్లా కేంద్రంలో ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు వెల్లడి ఉత్కంఠ తరేపి న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుని ఎన్నిక లో రెండవసారి నవాబుపేట మండలం చిట్టి గిద్ద గ్రామానికి చెందిన పోతురాజు సుధీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ జిల్లా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన పోతురాజు సుధీర్ కు నియామక పత్రం అందజేసి శు భాకాంక్షలు అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పోతు రాజు సుధీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గారికి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబుకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నరసి ంహులుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపిన ఆయన త్వరలోనే సంఘం ఆధ్వర్యంలో కొడంగల్ కేంద్రంగా నిర్వహించి వికలాంగుల ఆవేదన దీక్ష ను విజయవంతం చేసేందుకు ఈనెల 14న తన ప్రమాణ స్వీకారం ముగి సిన వెంటనే జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో పర్యటించి పలు మండలా ల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసి సంఘం బలోపేతానికి కృషి చేయ డం తో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పోరాటం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# అంతారం గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా : సర్పంచ్ జుట్టు రామస్వామి



**చేవెళ్ళ, ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** అంతారం గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచా యతీగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ జుట్టు రామస్వామి తెలిపారు. హెచ్ఎం డీఏ నిధులతో పలు వార్డుల్లో సీసీ రోడ్డు పనులను ఆదివారం ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు, స్థానిక నేతలతో కలిసి ఆయన ప్రారంభించారు. అలాగే అనుబంధ గ్రామం నవలయపల్లిలో తాగునీటి సమస్యను తన సొంత నిధులతో బోరు మరమ్మతులు చేయించి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాల తోనే మున్సిపాలిటీలలో కాంగ్రెస్ గెలుపు



**మొయినాబాద్, (జనంసాక్షి):** జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి సం క్షేమ పథకాలతోనే కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందు మండల ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలం గాణ రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ఆదరించి అభిమానంగా గెలిపించాలని, ఆయన విజ్ఞప్తి చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మొయి నాబాద్, చేవెళ్ల, శంకర్ పల్లి, మూడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాయంలో ఎంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు జరుగుతున్నాయని తెలిపారు. సంక్షేమ ఫలాలు అందరికీ చేరవేయ డంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పొందుతున్నారని పేర్కొన్నారు. గ్రామాలలో ప్రజలకు ప్రభుత్వం ద్వారా సన్నబియ్యం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలోనే సాధ్య మైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందుకు నిదర్శనమని తెలిపారు. జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి అభిమానించి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.

# మొయినాబాద్ ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న డా.కె.లక్ష్మణ్‌కు స్వాగతం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ కి అప్పా జంక్షన్ వద్ద ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భం గా ఆయన తో పాటు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పతంగి రాజభూపాల్ గౌడ్ లకు కిస్మత్పూర్ మాజీ ఉప సర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్ ముదిరాజ్ వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మహేష్ కుమార్ యాదవ్, మల్లారెడ్డి, మహేష్ కుమార్ యాదవ్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# సీతారామచంద్ర స్వామి ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**హయత్ నగర్, ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** మనసురాబాద్ డివిజన్ లోని (వీరన్నగుట్ట) శిర్డీసాయి నగర్ లోని సీతారామచంద్ర స్వామి ఆలయ నూతన కమిటీని ఆదివారం కాలనీ వాసుల సమక్షంలో లో కాలనీ పెద్దలు సత్తయ్య, జంగయ్య, సంతోష్ చారి సమక్షంలో కొత్త కమిటీ మెంబర్లను కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. దేవస్థానం నూతన కమిటీ అధ్యక్షుడిగా తిరుమల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కడారి వెంకటేశ్, కోశాధికారిగా కొత్త మధు లను ఆలయ పాత కమిటీ అధ్యక్షుడు ఎల్.కృష్ణ, నూతన కమిటీ సభ్యులను కాలనీ పెద్దలు ఘనంగా సన్మానించారు.

# మణికొండలో ఘనంగా శ్రీ బీరప్ప మల్లన్న స్వామి కల్యాణోత్సవం

ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, గవర్నర్ బండారు దత్తాత్రేయ

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి8 (జనంసాక్షి):** మణికొండ శ్రీ బీరప్ప మల్లన్న స్వామి కల్యాణోత్సవం, జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన ప్రత్యేక పూజలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ , హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్ర మంలో గుడిమల్కాపూర్, నార్సింగి ఎఎంసి చైర్మన్లు తలారి మల్లేష్ ముదిరాజ్, కోట వేణు గౌడ్, రామకృష్ణారెడ్డి, దేవాలయ చైర్మన్ జైహింద్ రావ్, అధ్యక్షులు చిలుకూరి బీరప్ప, ప్రధాన కార్యదర్శి ఈ. వెంకటేశ్వర్, మాజీ కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో వీక్షించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.



# 13వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- వార్డులో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి
- మౌలిక వసతులు కల్పించేందుకు కృషి
- అర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 8(జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని 13వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 13 వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రాములు జాదవ్ మద్దత్తు కు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13వ వార్డు తన సొంత వార్డని తాండూరు లోనే అథర్శవంతంగా తీర్చి దిద్దుతామన్నారు.కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి రాములు జాదవ్ కు అవకాశం ఇస్తే వార్డును అన్ని విదాలుగా .రెండు సంవత్సరాలలో అబివృద్ది చేస్తామన్నారు. అదేవిధంగా వార్డులో నెలకోన్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ,ఇందులో డ్రైనేజీ ,రోడ్లపై ప్రత్యేక దృష్టి , విద్యుత్ సమస్య పై దృష్టి సారించి మౌళిక వసతులు కల్పిస్తామన్నారు.కాంగ్రెస్ బలపరచిన కౌన్సిలర్ రాములు జాదవ్ ను అశీర్వదిస్తే అబివృద్ధి కి బాటలు వేస్తామన్నారు.పరిగి భారి బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాండూరు అబివృద్ది కి నిదులు మంజూరు చేశారని గుర్తు చేశారు.గత పాలకుల నిర్లక్ష్యంగా వార్డు అబివృద్ది కి నోచుకోలేదన్నారు. బిఆర్ఎస్ నాయకుల మోనిపేస్టో తప్పుడు ప్రచారం మనుకోవాలని వేల్లడించారు. అదేవిధంగా 22వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి విజయం కోసం విస్తృతంగా ప్రచారం కోనసాగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర కృషి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అభినందనలు ఉప్పల్ జర్నలిస్టులు సంక్షేమానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే హృదయపూర్వకంగా అభినందించారు.ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గ్యారంపల్లి శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పారెల్లి సాగర్, ఉపాధ్యక్షులు ఏవి శ్రీధర్ రావు, కూకుట్ల నరోత్తం రెడ్డి, కోశాధికారి గుత్తి శేఖర్, జాయింట్ సెక్రటరీ దాస రాజులతో పాటు సీనియర్ జర్నలిస్టులు దొంతుల వెంకటరామిరెడ్డి, కొలను పాక చంద్రమౌళి, పల్లా మహేందర్ రెడ్డి, కోడికంటి శ్రీనివాస్, ఎస్. ముత్యం రెడ్డి, ఓ.రమేష్, రాజులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో పాత్రికేయుల సేవలు అభినందనీయమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఉప్పల్ ప్రెస్ క్లబ్ కమిటీకి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.

## అభివృద్ధి పథంలో హయత్ నగర్ డివిజన్

**కళ్లెం నవజీవన్ రెడ్డి**



**హయత్ నగర్, ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని శంకర్ నగర్ కాలనీ లో 24.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రీట్ లైట్లు, మౌలిక వసతుల అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని వారు తెలిపారు. ప్రతి కాలనీ సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తూ హయత్ నగర్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని వారు చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, సీనియర్ నాయకులు సంఘీ అశోక్, నర్సింహా, శంకర్ నగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు పెల్లకూరు సుబ్బారెడ్డి, కాలనీ అధ్యక్షులు యాకాల రాజు కమార్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ముక్కముల అంజయ్య యాదవ్, సహాయ కార్యదర్శులు తరుణ్ రెడ్డి, గూడె చరణ్, గౌరవ సలహాదారులు కడారి సత్యనారాయణ యాదవ్, గుండారపు రాజారామ్, బత్తుల మల్లేశం, శనగపాటి సునీల్, రామ్ రెడ్డి, పాల్గొన్నారు.

## పొద్దుటూరు గ్రామ ప్రజలకు ఉచిత ఆటో సర్వీస్

**గ్రామ ప్రజల సేవలో దూసుకుపోతున్న సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా**

**శంకర్ పల్లి, (జనంసాక్షి):** ప్రొద్దుటూరు గ్రామ ప్రజలు గ్రామం నుంచి గేటు వరకు వెళ్లేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఉచిత ఆటో సేవల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు.గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రస్తుత గ్రామ సర్పంచ్ బండ లక్ష్మి ఈ అంశాన్ని తన భర్త, ప్రొద్దుటూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ బండ నర్సింహా దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండ నర్సింహా సహోదరుడు బండ బాలయ్య రిబ్బన్ కటింగ్ చేయగా గ్రామ పెద్దలు కొబ్బరికాయలు కొట్టి ఆధ్యాత్మిక అభినందనలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం, ప్రొద్దుటూరు నుంచి మొదటి ట్రిప్ ప్రారంభమైంది, ఇందులో శంకర్‌పల్లి మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి ఆటోను నడిపిస్తూ,ప్రొద్దుటూరు మాజీ సర్పంచ్‌లు ఏనుగు నరసింహారెడ్డి, కే శ్రీనివాస్,మాజీ కో--ఆప్షన్ సభ్యుడు కవేలి జంగారెడ్డి, ఇతర ప్రముఖులను ఆటోలో కూర్చోబెట్టుకొని మొదటి ట్రిప్పు పూర్తి చేసి నిర్వాహకులను అభినందించారు.గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ బండ ముత్తమ్మ, బండ మల్లయ్య గార్ల జ్ఞాపకార్థం వారి పవిత్ర స్మృతికి అంకితంగా ఈ ఉచిత ఆటో సేవలను ప్రారంభించిన బండ నర్సింహా, గ్రామం నుంచి ప్రొద్దుటూరు గేటు వరకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉచిత ఆటో సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సేవ ద్వారా గ్రామస్తులు సౌకర్యవంతంగా ప్రయాణించగలిగే అవకాశం పొందుతుండటం, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు , అనారోగ్యంతో బాధపడే ప్రజలకు సహాయం కలిగడం వంటి ఫలితాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, ప్రొద్దుటూరు మాజీ సర్పంచ్‌లు ఏనుగు నరసింహారెడ్డి, కె శ్రీనివాస్, ప్రొద్దుటూరు గ్రామ డిప్యూటీ సర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సురకంటి మల్లారెడ్డి, పిఎసిఎస్ శంకర్‌పల్లి బోర్డు మాజీ డైరెక్టర్ బొల్లారం మోహన్ రెడ్డి,వార్డు సభ్యులు



ఏనుగు నరేందర్ రెడ్డి, ఉమ్మెంతల శ్వేత వినోద్ కుమార్ కోటె ప్రశాంత్, ఎనికే పల్లి మాధవ్, బేగరి సింహం రాజు, 8వ వార్డు మెంబర్ బూడుదల సునీత శ్రీనివాస్ కొలన్ రమాదేవి,కవేలి తిరుపతి రెడ్డి, గ్రామ పెద్దలు మాజీ కో--ఆప్షన్ సభ్యులు కవేలి జంగారెడ్డి, పులకండ్ల రఘుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, దర్ని కృష్ణ,పులకండ్ల గోపాల్ రెడ్డి,కవేలి యాదిరెడ్డి, ఏనుగు చెన్నారెడ్డి,ఏనుగు గోవర్ధన్ రెడ్డి,క్రాంతి యూత్ ప్రెసిడెంట్ బి నవీన్ కుమార్, బేగరి గోపాల్, మందు మూల యాదయ్య, ఎం. విజయ్ కుమార్, నక్క వెంకటేష్, గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రీజెన్సీలో బెటర్ కిచెన్ ఎవరెస్ట్ క్యులినరీ ఛాలెంజ్

### 19 కళాశాలల మధ్య హోరాహోరీ పోటీ



**ఖైరతాబాద్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):** రీజెన్సీ కాలేజ్ ఆఫ్ క్యులినరీ ఆర్ట్స్, హోటల్ మేనేజ్మెంట్ వేదికగా 'బెటర్ కిచెన్ ఎవరెస్ట్ క్యులినరీ ఛాలెంజ్ సీజన్ -7' తెలంగాణ సెమీ ఫైనల్ రౌండ్ ఘనంగా జరిగింది. దేశవ్యాప్తంగా 19 ప్రముఖ హోటల్ మేనేజ్మెంట్ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తమ అద్భుతమైన పాకశాస్త్ర నైపు ణ్యాలతో పోటీ పడ్డారు. కళాశాల అత్యాధునిక సౌకర్యాలను ప్రదర్శించడానికి, పరిశ్రమ వర్గాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి, విద్యార్థులను వాస్తవ ప్రపంచ పోటీలకు సిద్ధం చేయడానికి, జాతీయ స్థాయిలో తన ఖ్యాతిని పెంపొందించుకోవడానికి ఒక గొప్ప అవకాశం లభించింది. ఈ పోటీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా కళాశాల తన నాయకత్వ పటిమను చాటుకోవడమే కాకుండా, విద్యార్థులకు పరిశ్రమలోని అత్యున్నత విధానాలను పరిచయం చేసింది. ఈ వేదిక ప్రదర్శించిన వంటకాలు, నైపుణ్యాలు భారతదేశపు గొప్ప క్యులినరీ వారసత్వాన్ని, ఆధునిక ప్రపంచ ప్రమాణాలను ప్రతిబింబించాయి. ప్రతి ఒక్కరూ అత్యుత్తమ ప్రదర్శన కనబరచడంతో విజేతలను ఎంపిక చేయడం జ్యూరీ సభ్యులకు సవాలుగా మారింది.

## విద్యార్థులకు శ్రిష్టి జున్నార్కర్ నృత్యం మరచిపోని అనుభవం

**తెలంగాణ గురుకుల బాలికల,కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ రెడ్డి**




**తాండూరు (జనంసాక్షి):** గురుకుల విద్యార్థులకు శ్రిష్టి జున్నార్కర్ నృత్యం మరచిపోని అనుభవమని తెలంగాణ గురుకుల బాలికల,కళాశాల ప్రిన్సిప ల్ ప్రవీణరెడ్డి పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో ప్రధాన మంత్రి శ్రీలో భాగంగా దేశ సాంస్కృతిక మంత్రి త్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కథక్ నృత్య కార్యక్ర మం ఎంతో స్ఫూర్తి దా యకంగా నిలిచినది .ఆమె సొగసైన నృత్యం విద్యార్థులను ఎంతో ఆక ట్టుకోగా, కళను వృత్తిగా ఎంచుకోవాలన్న ఆమె సందేశం వారికి ప్రేరణ నిచ్చింది. తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలమరియు కళాశాల తాం దూర్ విద్యార్థులకు ఇది మరపురాని అనుభవంగా నిలిచింది. ప్రిన్సిపల్ ప్రవీణ రెడ్డి అన్నారు. అనంతరం ఆమెకు శాలువా తో సన్మానించి సత్కరిం చారు. ఇందిరమ్మ పిఈటి అఖిల కార్యక్రమంలో ఏటిపి సరిత ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీలో ఆర్యవైశ్యుల కాంగ్రెస్‌కి మద్దతు

**అనుమల మండల ఆర్యవైశ్య అధ్యక్షులు వీరమళ్ళ కృష్ణయ్య**



**హాలియా (జనంసాక్షి):** హాలియా మున్సి పల్ ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల్లో ఆర్యవైశ్యు లందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధక మెజార్టీతో గెలిపించాలని అనుముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విరమళ్ళ కృష్ణయ్య పిలుపునిచ్చారు గతంలోనే ఆర్యవైశ్య సనాయిక సమా వేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసు కున్నట్టు తెలిపారు మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో ఆర్య వైశ్యు లందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్యే జేవి రెడ్డికి అండగా ఉండాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, సాయిబాబా గుడి చైర్మన్ తలపోలు శేఖర్, నల్గొండ జిల్లా ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదళ్ళ లింగయ్య, ఆర్య సోదరులు పాల్గొన్నారు.